పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# నటుడు ప్రకాష్ రాజ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన హిందూ సంఘాలు



పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 21, సినీనటుడు ప్రకాష్ రాజ్ దిష్టిబొమ్మను సోమవారం పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద పలు హిందూ సంఘాల సభ్యులు దగ్దం చేశారు. భారతదేశం లోని హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే శ్రీరామునిపై ఇటీవల నటుడు ప్రకాష్ రాజ్ అనుచిత వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన దిష్టిబొమ్మపై పెట్రోల్ పోసి దగ్దం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఇందులో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు సత్యప్రకాష్ మాట్లాడుతూ.. భారతదేశం పుట్టి పెరిగి ఇక్కడి ప్రజల ఆధారాభి మానాలతో ఎదిగిన ప్రకాష్ రాజ్ ఇక్కడి మెజారిటీ ప్రజల ఆరాధ్యదైవం రామునిపై అవాకులు చెవాకులు మాట్లాడుతూ ఉన్నాడని,దీనిని హిందువులు సరైన రీతిలో తిప్పికొట్టాలని అన్నారు. ఇకపై అతన్ని సినిమా పరిశ్రమలో కూడా నిషేధించాలని డిమాండ్ చేశారు. బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శరవనకుమార్ మాట్లాడుతూ..ప్రధాన మంత్రి నరేంద్రమోదీని, జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ పై మరియు రామునిపై అనవసర మాటలు మాట్లాడినా,రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా వందకోట్ల హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని ఆయన ఘాటుగా హెచ్చరించారు. జనసేన జిల్లా నాయకులు పూల చైతన్య మాట్లాడుతూ.. హిందూ ధర్మం కోసం నిత్యం పోరాడుతున్న మా నాయకులు పవన్ కళ్యాణ్ పై అనవసరంగా మరోసారి నోరు పారేసుకొంటే మాత్రం ప్రకాష్ రాజ్ ఎక్కడ ఉన్నా సరే జనసేన కార్యకర్తలు వదిలి పెట్టరని హెచ్చరించారు. బీజేపీ నాయకులు మురగేష్ మాట్లాడుతూ.. మర్యాదగా దేశ ప్రధానమంత్రికి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు దేశంలోని వందకోట్ల మంది హిందువులకు తలవొంచి తప్పు ఒప్పుకొని క్షమాపణ చెప్పక పోతే నీఅంతు చూడడానికి కూడా వెనుకంజ వేయమని ఆయన ధ్వజమెత్తారు. ఇందులో బీజేపీ నాయకులు చెంచురెడ్డి, జగన్నాథ్,ప్రవీణ్ కుమార్,శివ,టీడీపీ నాయకులు మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఊటుకూరు పెద్దపాళెం కాపులుగా ఎంపికైన మత్స్యకార పెద్దలకు ఘన సన్మానం






విడవలూరు పెన్ పవర్ ఏప్రిల్ 21. కాపులుగా ఎంపికైన మత్స్యకార పెద్దలకు అభినందనలు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, వారి ఆర్థికాభివృద్ధికి కాపులు అంకిత భావంతో కృషి చేయాలి. మత్స్యకారులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తాను. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విడవలూరు మండల పరిధిలోని ఊటుకూరు పెద్దపాళెం మత్స్యకార గ్రామ పెద్దలలు తమ నూతన నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ మత్స్యకార సంఘం పెద్ద కాపుగా ఆడంగారి కనకయ్య, నడిం కాపుగా కొండూరు ఏడుకొండలు, చిన్న కాపుగా కొండూరు అమరేంద్ర, మరియు క్యాషియర్‌గా పాపారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో ఆరుగురు మత్స్యకార ప్రముఖులను గ్రామ పెద్ద మనుషులుగా సంఘం సభ్యులు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మత్స్యకార నాయకులు నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కాపులు మరియు మత్స్యకార పెద్దలకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి మత్స్యకార పెద్దలకు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నూతన

కార్యవర్గం మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి వారి ఆర్థికాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. మత్స్యకారులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తాననని మత్స్యకార నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాపులతో పాటు పలువురు మత్స్యకార నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు చీకటి రోజులు





నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 21. హక్కుల కోసం పోరాడినా ఈ ప్రభుత్వం ఓర్వలేకపోతోంది వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్ నెల్లూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాకర్ల వెంకట్రామిరెడ్డి డిస్మిస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట ఉద్యోగులంతా ఈ చర్యను ఖండించకపోతే భవిష్యత్తులో వారికే నష్టం ఉద్యోగులను రాజకీయ అవసరాలకు వాడుకున్న చరిత్ర చంద్రబాబుదే హామీలు అమలు చేయకుండా రెండేళ్లుగా చుక్కలు చూపిస్తున్నాడు ఉన్నత స్థాయి పోలీస్ ఉద్యోగులను సైతం వదలకుండా వేధిస్తున్నాడు కొత్త ఉద్యోగం ఇవ్వకపోగా 22 నెలల్లోనే 1.72 లక్షల ఉద్యోగాలు పీకేశాడు స?పష్టం చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి పాలన ప్రభుత్వ ఉద్యోగులకు చీకటి రోజులుగా మిగిలిపోయిందని, హామీలు అమలు చేయకుండా రెండేళ్లుగా చుక్కలు చూపించడమే కాకుండా వాటి గురించి ప్రశ్నిస్తున్న వారిని కేసులతో చంద్రబాబు వేధిస్తున్నాడని వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసిన కాకర్ల వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని చెప్పారు. ఉద్యోగులంతా ఆయనకు అండగా నిలబడి ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. లేదంటే రాబోయే వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ఇవే విధానాలు కొనసాగితే చాలామంది నష్టపోతారని హెచ్చరించారు. ఉద్యోగులను రాజకీయ అవసరాలకు వాడుకున్న చరిత్ర చంద్రబాబుదేనని, బీజేపీకి అనుకూలంగా చేసిన నవ నిర్మాణ దీక్షలకు, వ్యతిరేకంగా చేసిన ధర్మ పోరాట దీక్షలకు ఉద్యోగులను పక్కనే పెట్టుకున్నాడని ధ్వజమెత్తారు. ఉన్నత స్థాయి పోలీస్ ఉద్యోగులు సహా వేలమందిని చంద్రబాబు వేధిస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు సీఎం అయ్యాక కనీసం ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వకపోగా 22 నెలల్లోనే 1.72 లక్షల మందిని ఉద్యోగాల నుంచి తొలగించాడని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు

# బాలిక అనుమానాస్పద మృతి



నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 21. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కాకుపల్లి గ్రామంలో 13 ఏళ్ళ మైనర్ బాలిక అనుమానాస్పదంగా సాయంత్రం మృతిచెందగా, వెంటనే ఘటన స్థలానికి వెళ్ళి బాలిక తల్లిదండ్రులకు పరామర్శించిన రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఆయన వెంట కాకుపల్లి గ్రామ టీడీపీ నాయకులు ఈశ్వరయ్య గౌడ్, కుంచనపల్లి శివ కుమార్ తదితరులు ఉన్నారు.

# కొండాపురంలో విషాదం

## చికిత్స పొందుతూ మృతి చెందిన శ్రీనివాసులు పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సురేష్
## ప్రభుత్వం తరపున పూర్తి సహాయం,తగిన న్యాయం చేస్తామని భరోసా





కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 21 కొండాపురంలో ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన చిమ్మిలి శ్రీనివాసులు చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు మరణించిన ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. ఆయన మృతదేహాన్ని వారి స్వగృహానికి తరలించారు. మంగళవారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కొండాపురంలోని వారి నివాసానికి వెళ్లి శ్రీనివాసులు పార్థివ దేహానికి పూలమాల అర్పించి ఘనంగా పుష్పాంజలి ఘటించి, శ్రీనివాసులు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. విషాద ఘటనపై ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇస్తూ, వారికి అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

అదేవిధంగా, ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందించి, కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొండాపురం టిడిపి నేతలు ఉన్నారు.

# పీ4 స్ఫూర్తితో మే1 నుండి ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభం

## సద్వినియోగం చేసుకోవాలని తెలిపిన నిర్వాహకులు




కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 21 రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టినప్రా4 స్ఫూర్తితో కావలి పట్టణానికి చెందిన డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి శివప్రసాద్,పి రాజ లు వారి తల్లి కీ శే పామూరు ఉమ జ్ఞాపకార్థంగా మే 1 వ తేదీ నుంచి మే 31 వ తేదీ వరకు సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ నిర్వహణకు అవసరమైన నగదును మంగళవారం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో కీ శే పామూరు ఉమ భర్త పామూరు విశ్వనాథం చేతుల మీదుగా వారు సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు, సంస్థ అధ్యక్షుడు సురేంద్రలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి శివప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినప్రా4 పథకం పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. తాము కూడా పి4 స్ఫూర్తితోనే తమ తల్లి జ్ఞాపకార్థంగా స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ ఇవ్వడానికి ముందుకు వచ్చామని తెలిపారు. కావలి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పేర్లు ముందుగానే సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు. స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులకు వస్తున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు కూడా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ ముంగా పేర్లు నమోదుకై 9966568368 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

# జనగణన సర్వేను విజయవంతం చేయండి మండల అభివృద్ధి అధికారి ఎస్. శ్రీధర్ బాబు




కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 21 స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్యుమరేషన్) జనాభా గణన శిక్షణ కార్యక్రమంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జలదంకి మండల అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ బాబు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏపీఎం నాగమణి, ఏపీఓ శ్రీనివాసులు తో కలిసి ఎంపీడీవో శ్రీధర్ బాబు సమావేశం నిర్వహించారు. స్వీయ నమోదు కార్యక్రమం ద్వారా ఇంటింటి జనాభా సేకరణకు అవసరమైన పరిజ్ఞానంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవచ్చని సూచించారు. జనాభా గణన ప్రశ్నావళి వివరాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని మే నెల 1వ తేదీ నుంచి జరగనున్న ఇంటింటి జనాభా సేకరణ, ఇండ్ల జాబితా సర్వేను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. జనాభా గణన స్వీయ నమోదుకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఎవ.షెవఅంబం.స్త్రశీజ.అఅ వెబ్ లింకు ద్వారా ఆన్లైన్లో ప్రశ్నావళిని పూర్తి చేసి వివరాలను నమోదు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. శిక్షణలో పూర్తిస్థాయి జనాభా గణన అంశంపై అవగాహన పెంచుకొని సర్వేలో ఉన్నత ప్రతిభ కనబరచాలని ప్రజల నుంచి సంపూర్ణ సహకారంతో వారి పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు.

# ఎన్.హెచ్.ఐ.టి ద్వారా పోలీసులకు భద్రతా సహాయక పరికరాలు




పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 21, ఎన్.హెచ్.ఐ.టి ద్వారా పోలీసులకు భద్రతా సహాయక పరికరాలను పలమనేరు డిఎస్పీ డేగల ప్రభాకర్ చేతుల మీద మహాసముద్రం శ్రీ కృష్ణచైతన్య టోల్ ప్లాజా మేనేజర్ కిరణ్ కుమార్ అందించారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో రోడ్డుప్రమాదాలను అదుపులోకి తీసుకుని రావాలన్న ఉద్దేశ్యంతో పోలీసు సిబ్బందికి అవసరమయ్యే బ్రీత్ ఎనలైజర్లు, సేఫ్టీ జాకెట్లు,బటన్ లైట్లు మరియు ఒక ఎయిర్ కండిషనర్‌తో సహా అవసరమైన భద్రతా మరియు సహాయక పరికరాలను అందించారని,ఈ కార్యక్రమం రెండు శాఖల సమన్వయాన్ని బలోపేతం చేయడం కోసమని ఆయన అన్నారు. అలాగే ఎన్.హెచ్.ఐ.టి సిబ్బందిని సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు,గంగవరం సిఐలు మోహన్ రెడ్డి, రామ్ భూపాల్,ఎస్ఐ స్వర్ణతేజ,మహాసముద్రం ఎన్‌హెచ్ఐటీ శ్రీకృష్ణచైతన్యటోల్ ప్లాజా మేనేజర్ కిరణ్ కుమార్,గిరిబాబు ఇన్సిడెంట్ మేనేజర్, సేఫ్టీ మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల త్యాగాలు, మహిళల పోరాటమే అమరావతిని ప్రపంచపటంలో నిలిపింది: ప్రత్తిపాటి

**గత పాలకులు అమరావతి విధ్వంసమే లక్ష్యంగా భూములిచ్చిన వారిని వేధింపులకు గురిచేశారు.**

**ఒంటినిండా రక్తం ధారలు కట్టినా లెక్కచేయకుండా, రాజధాని మహిళలు సాగించిన పోరాటం ఎప్పటికీ మరువలేనిది.**

**అమరావతి రైతులు, ఆడబిడ్డల పోరాటమే కూటమి పార్టీల విజయానికి బాటలు వేసింది.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 21: చిలకలూరిపేట : నాడు రాజధాని నిర్మాణానికి భూములివ్వడంతో జాతీయ గుర్తింపు పొందిన రైతులు, దుర్మార్గుల బారి నుంచి అమరావతిని కాపాడేందుకు చేసిన అలుపెరగని పోరాటంతో మరోసారి దేశానికే గర్వకారణంగా నిలిచారని, వారి పోరాటమే అమరావతిని ప్రపంచపటంలో నిలిపిందని చిలకలూరిపేట శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. రక్తం ధారలు కట్టినా.. తమ పోరాటం ఆపకుండా రాజధాని మహిళలు సాగించిన పోరు.. ఎప్పటికీ మరువలేనిదన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి జన్మదినాన్ని పురస్కరించుకొని, అమరావతి రైతులు, మహిళలు తుళ్లూరులో ఏర్పాటు చేసిన ప్రత్యేక పుట్టినరోజు వేడుకల్లో ప్రత్తిపాటి స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజధాని మహిళలు, రైతులతో చంద్రబాబు బర్త్ డే కేక్ కట్ చేయించిన నాయకులు, వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రత్తిపాటి కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

జగన్..వైసీపీపై రాజధాని రైతులు, మహిళల పోరాటమే కూటమి విజయానికి బాటలు వేసింది

గత పాలకులు అమరావతిపై కక్షకట్టి, ప్రజా రాజధాని నిర్మాణాన్ని నిలిపేసి, భూములిచ్చిన రైతులు, వారి కుటుంబాలపై దుర్మార్గాలకు పాల్పడ్డారని, మాటల్లో చెప్పలేని విధంగా ఇబ్బందులకు గురిచేశారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్.. వైసీపీనేతల దాష్టీకాలు, దుర్మార్గాలు, వేధింపులు, కక్షసాధింపుల్ని తట్టుకొని మొక్కవోని సంకల్పంతో రాజధాని పరిరక్షణే ధ్యేయంగా మహిళలు, రైతులు చేసిన పోరాటమే కూటమి పార్టీల విజయానికి బాటలు వేసి ఎన్డీయేకు తిరుగులేని మెజారిటీ కట్టబెట్టిందన్నారు. న్యాయస్థానం నుంచి దేవస్థానం పేరిట రాజధాని ప్రాంత వాసులు చేసిన పోరాటం ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

నేటికి అమరావతిపై జగన్ దుష్ప్రచారం చేస్తున్నాడు

ఐదేళ్లు రాజధానిని విధ్వంసం చేసింది చాలక..ఇప్పటికీ జగన్..వైసీపీనేతలు




అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారని, తమకుట్రలు, కుతంత్రాలు అమలు చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. పిచ్చి ఆలోచనలు, మతిలేని ప్రతిపాదనలతో తమను తాము గొప్పగా చిత్రీకరించుకుంటూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

అమరావతిని ఉత్తమ రాజధానిగా నిలపాలన్నదే చంద్రబాబు ఆలోచన

ప్రపంచంలోని అన్ని దేశాల రాజధానుల కంటే మిన్నగా అమదావతిని నిర్మించాలన్నదే చంద్రబాబు ఆలోచనని, దానిలో భాగంగానే నిర్మాణ పనుల్ని వేగంగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాజధానికి చట్టబద్ధత కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ప్రత్తిపాటి చెప్పారు. అసెంబ్లీ ఆమోదం మొదలు రాష్ట్రపతి ముద్రవరకు ప్రతి దానిలో ఆయన పాత్ర సుస్పష్టమన్నారు. రైతుల త్యాగాలకు చంద్రబాబు వల్లే గుర్తింపు వచ్చిందని, ఆయన చెప్పిన వెంటనే రైతుల వద్దకు వచ్చి భూములివ్వాలని నాడు తాను, మరికొందరు నాయకులు కోరిన విషయాన్ని ప్రత్తిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాడు భూ సమీకరణలో తెనాలి శ్రావణ్ కుమార్ కృషి ఎంతో ఉందని ప్రత్తిపాటి చెప్పారు.

# ప్రత్తిపాటి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా

**చంద్రబాబుపై పెంచుకుంటున్న ఈర్ష్యాద్వేషాలే జగన్ ను పతనం చేస్తాయి : ప్రత్తిపాటి.**

**పట్టణ వైసీపీనేత, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ అబ్దుల్లా చేరికతో టీడీపీ బలపడుతుంది. : ప్రత్తిపాటి**

**ప్రత్తిపాటి సమక్షంలో కుటుంబసమేతంగా టీడీపీలో చేరిన వైసీపీనేత, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ అబ్దుల్లా.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 21: చిలకలూరిపేట: ఐదేళ్ల పాలనతో విసిగివేసారిపోయే ప్రజలు 2024 ఎన్నికల్లో జగన్ కు గట్టిగా బుద్ధిచెప్పి, వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేశారని, అయినా వైసీపీ నాయకత్వ ఆలోచనల్లో ఏమాత్రం మార్పురాలేదని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీలో కొనసాగుతున్న ఆ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ అబ్దుల్లా మంగళవారం ప్రత్తిపాటి సమక్షంలో తన కుటుంబసభ్యులతో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అబ్దుల్లాకు, ఆయన కుటుంబసభ్యులకు తెలుగుదేశం కండువాలు కప్పి, ప్రత్తిపాటి పార్టీలోకి స్వాగతించారు. చంద్రబాబుపై ఈర్ష్యాద్వేషాలే జగన్ ను పతనం చేస్తాయి

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఈర్ష్యాద్వేషంతో జగన్ తనను తాను పతనావస్థకు చేర్చుకుంటున్నాడని, వ్యక్తులపై ద్వేషంతో రాష్ట్రానికి అన్యాయం చేయాలనుకోవడం ముమ్మాటికీ మూర్ఖత్వమే అవుతుందన్నారు. అబ్దుల్లా చేరికతో పట్టణంలో టీడీపీ మరింత బలపడుతుందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా అబ్దుల్లా క్రమశిక్షణతో పనిచేస్తారనే నమ్మకం తమకుందన్నారు.

టీడీపీలో చేరిన షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ..

తన ఆరోగ్యాన్ని, వయసును లెక్కచేయకుండా ప్రజల సంతోషం కోసం చంద్రబాబు పడుతున్న కష్టం చూస్తుంటే ఎవరికైనా మనసుకు బాధకలుగుతుందని, అలాంటిది జగన్, వైసీపీ నేతలు మాత్రం నిత్యం కూటమి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి పై దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకున్నారని అబ్దుల్లా పేర్కొన్నారు. జగన్ అమరావతిపై ఎన్ని కుట్రలు చేసినా, చంద్రబాబు అనుకున్నది సాధించి తీరతాడన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో సమగ్రంగా అభివృద్ధి చేసి, రాష్ట్ర రాజకీయ చిత్ర పటంలో చిలకలూరిపేటకు ఎనలేని గుర్తింపును తెచ్చిన ప్రత్తిపాటి పుల్లారావు



నాయకత్వంలో పని చేయడానికి తాను సిద్దపడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగిందని ఈ సందర్భంగా షేక్ అబ్దుల్లా తెలియజేశారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రత్తిపాటి పుల్లారావు వంటి నిబద్దత కలిగిన నాయకుడిని ఎన్నడూ చూడలేదని, మూడు దశాబ్దాల ప్రత్తిపాటి రాజకీయ ప్రస్థానం పేట అభివృద్ధి రూపంలో ప్రతి ఒక్కరికీ కనబడుతుందని,ఆ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడినై ఈ రోజు పార్టీ లో చేరడం జరిగిందని ఈ సందర్భంగా అబ్దుల్లా తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, షేక్ మస్తాన్ వలి, వేటపాలెం సుభాని, నాగండ్ల రాంబాబు, బ్రహ్మయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూలలో మరియు హాస్టలలో బాలికల భద్రతా మార్గదర్శకాలు సురక్షిత మౌలిక వసతులు పై జిల్లా స్థాయి లో వర్క్‌షాప్ నిర్వహణ..





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 21, ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృధి మరియు శిశు సంక్షేమ శాఖ వారు విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్ లో గల ఫార్మర్స్ ట్రైనింగ్ హాల్‌లో మంగళవారం లివిజయవాడ లో స్కూలలో మరియు హాస్టలలో బాలికల భద్రతా మార్గదర్శకాలు మరియు సురక్షిత మౌలిక వసతులు పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, హాస్టల్ వార్డెన్లు మరియు కస్తూరిబా గాంధీజీ బాలికల విద్యాలయాల ప్రిన్సిపాలకు జిల్లా స్థాయి లో వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి షేక్ రుక్సానా సుల్తాన బేగం అధ్యక్షతన వర్క్‌షాప్ జరిగగింది. ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని పాఠశాలు, హాస్టలు మరియు కస్తూరిబా గాంధీజీ బాలికల విద్యాలయలలో భద్రత మరియు సురక్షత మౌలిక వసతులు కల్పించే విధంగా అందరు భాద్యత కలిగి ఉండాలి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాల నందు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 మరియు కంప్లైంట్ బాక్స్ ఉండాలని సూచించారు. అన్ని పాఠశాలలో బాల్య వివాహాలు మరియు పోక్సో చట్టాలపై పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా ఎడ్యుకేషన్ అధికారి శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ అన్ని పాఠశాలలో బాలికల భద్రత మరియు మౌలిక వసతులు కల్పింస్తున్నాం అదేవిధంగా ఉపాధ్యాయులు బాలికల పట్ల భాద్యత మరియు అన్ని సదుపాయాలు కలిపిస్తున్నారు. పదో తరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేవిధగా ప్రణాళికలతో ఉపాధ్యాయులు పని చేస్తున్నారని పేర్కొన్నారు. అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. బడిఈడు పిల్లలను మరల బడిలో చేరిపిస్తూ ఎక్కడ డ్రాపఔట్ లేకుండా చూడాలిని సూచించారు. పాఠశాలలో హాజరు శాతన్ని పెంచాలని పేర్కొన్నారు. కస్తూరిబా గాంధీజీ బాలికల విద్యాలయలకు మౌలిక సదుపాయాలను కల్పించటం జరిగింది. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ రమేష్ బాబు మాట్లాడుతూ అన్ని పాఠశాలలో సమగ్ర శిక్ష ద్వారా బాలికల భద్రత మరియు మౌలిక సదుపాయాలను క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులతో సహకారంతో పరివేక్షణ చేస్తున్నారు. పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు మరియు బాలికల విద్యాకు దోహదపడుతున్నారు. విజయవాడ మహిళ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసవి మాట్లాడుతూ చాలా మంది బాలికలు లైంగికంగా వేదించబడుతున్నారు. అన్ని పాఠశాలలో బాల బాలికలకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. రోజురోజుకి ట్రీనేజ్ ప్రెగ్నెన్సీ లు పెరుగుతున్నాయి కావున బాల్య వివాహాలు మరియు పోక్సో చట్టలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. క్రాఫ్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ తంబీ పవర్ పెయింట్ ప్రెసెంటేషన్ ద్వారా చైల్డ్ రైట్స్ గురించి వివరించారు. వై జాన్సన్ బాల్య వివాహ చట్టం గురించి వివరించారు. తరువాత బాలికల భద్రత మార్గదర్శకాలు మరియు సురక్షిత మౌలిక వసతులు బుక్ లెట్ ని రిలీజ్ చెయ్యటం జరిగింది. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి యమ్ రాజేశ్వరరావు, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ భారతి, నోడల్ ఆఫీసర్ సీహెచ్ సాయి గీత, , సీడీపీఓలు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, సూపెర్వైసోర్స్, మిషన్ వాత్సల్య అధికారులు పాల్గొన్నారు...

# సాయి నేత్రాలయం లేజర్ అండ్ పోకో సెంటర్ నూతన భవన ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట, పెన్ పవర్ ఏప్రిల్ 21: నరసరావుపేట అరండల్ పేటలో మంగళవారం సాయంత్రం సాయి నేత్రాలయం లేజర్ అండ్ పోకో సెంటర్ నూతన భవన ప్రారంభోత్సవం మరియు గృహప్రవేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. సాయి నేత్రాలయం యాజమాన్యం ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అరవింద బాబు హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబ్బంది, వైద్యులు, రోగులు ఆయనను స్వాగతించారు. సాయి నేత్రాలయం లేజర్ అండ్ పోకో సెంటర్ ఆధునిక సౌకర్యాలతో కూడిన కంటి వైద్య



కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. నూతన భవనంలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రారంభోత్సవం నిర్వహించారు. గృహప్రవేశం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడం స్థానికుల్లో ఆనందం నింపింది.

# విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి.

**బిసి వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని కలిసిన పావులూరి హనుమంతరావు.**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 21: రాష్ట్రములో 25 లక్షల మంది విశ్వబ్రాహ్మణులు జనాభా ఉండి రాష్ట్ర బి.సి. జనాభాలో 7వ అతి పెద్ద సామాజిక వర్గముగా ఉన్నప్పటికీ ప్రభుత్వ పరముగా నిరాధరణకు గురికాబడ్డ వర్గముగా అందరూ భావిస్తున్న తరుణములో కూటమి ప్రభుత్వం సానుకూలముగా స్పందించి త్వరితగతిన ఎన్నికల హామీల పరిష్కారం దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని బిసి ఉద్యోగ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పావులూరు హనుమంతరావు మంగళవారం బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పావులూరి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను కూటమి ప్రభుత్వ హామీలను వెంటనే నెరవేర్చాలి అని యావత్తు విశ్వబ్రాహ్మణ జాతి కోరుకుంటుంది అని అన్నారు. గతంలో మంత్రి దీనికోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తాము అని హామీ ఇచ్చి అమలకు నోచుకోని పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ డైరెక్టర్లు రాష్ట్ర నాయకులు జిల్లా కమిటీ నాయకులు మరియు 50 మంది విశ్వబ్రాహ్మణలతో ప్రభుత్వం ప్రత్యేక సమావేశం త్వరితగతిన ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆర్థికేతర అంశాల అమలు దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ముఖ్యంగా నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలి. 100 అడుగుల విశ్వకర్మ విగ్రహ ప్రతిష్ట చేయాలి. విశ్వమానవ కళ్యాణ కారకులైన విశ్వకర్మ భగవానుడు గాయత్రీమాత, బ్రహ్మంగారి ఆలయాల నిర్మాణం, విశ్వకర్మ నాలెడ్జ్ ఓ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు మరియు నిధులు మంజూరు. మంగళ సూత్రము తయారు హక్కు దారులుగా విశ్వబ్రాహ్మణ, స్వర్ణకారులకు వీలు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టము చేయుట,

విశ్వ బ్రాహ్మణులను కుల ధూషణ చారి - వప్పుచారి- కంశాలీలుగా ఇతరులు కులం పేరుతో ధూషించకుండా సామాజిక భద్రతను "విశ్వ బ్రాహ్మణులు"గా పిలిచేలా ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వలి విశ్వకర్మ జయంతి సెప్టెంబరు 17 ప్రభుత్వ సెలవుదినము / ఆప్షనల్ । హాలిడే గా ప్రకటించవలెనని



గవర్నమెంటు జి.ఓ ప్రకారము ప్రభుత్వ పండుగగా ఒక నెల ముందుగా ఉత్తర్వులు ఇచ్చి నిధులు కేటాయించాలి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఈశ్వరీ । మాతా మఠము, వసతి గృహము నిర్మాణము చేయుటకు టి.టి.డి. ద్వారా ఒక ఎకరం భూమి విశ్వబ్రాహ్మణ సంఘానికి కేటాయించాలని, శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రాస్వామి వారి ఆరాధన జయంతి సందర్భముగా స్వామి అమ్మవార్లకు టి.టి.డి. నుండి పట్టువస్త్రాలు ప్రభుత్వ పక్షాన ఏర్పాటు చేయటం వంటి ఆర్థికేతర అంశాల అమలు దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అనంతపురంలో జరిగిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ల సన్మాన కార్యక్రమంలో మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పావులూరీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెంటా కిరణ్ బృందం పాల్గొన్నారు.

# కృష్ణమూర్తి భౌతికాయానికి కడవకొల్లు నివాళి





చల్లపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 21 కుటుంబ సభ్యులకు పరామర్శ, కృష్ణమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలి-కడవకొల్లు రిటైర్డ్ కెసిపి ఉద్యోగి కస్తూరి కృష్ణమూర్తి భౌతికాయానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కృష్ణమూర్తి కుమారులు కస్తూరి శ్రీనివాసరావు, విజయ్ లను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. కస్తూరి కృష్ణమూర్తి మంగళవారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కడవకల్లు నరసింహారావు చల్లపల్లి విచ్చేసి నివాళులర్పించారు.

ఆయన వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కన్వీనర్ వెనిగళ్ళ తారక జగదీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మెరుగు రమేష్, వైసిపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొమ్ము డేవిడ్ రాజు, మైనార్టీ సెల్ నాయకులు అబ్దుల్ నజీర్, పండ్లకొట్టు కమాల్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గురు ఆదిశంకరాచార్యులు.మరియు రామానుజాచార్యుల వారి జయంతి వేడుకలను...

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 21, గుంటూరు కొత్తపేటలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యాలయం నందు జగద్గురు ఆది శంకరాచార్యులు వారు మరియు రామానుజాచార్యుల వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ పేర్కొన్నారు. ఈసందర్భంగా వెలగలేటి గంగాధర్ మాట్లాడుతూ ఆది శంకరాచార్యులు వారు ఎనిమిదవ శతాబ్దంలో కేరళలోని కాలడి లో జన్మించారు అద్వైత వేదాంతవేత్త 32 ఏళ్ల జీవితకాలంలో భారతదేశం అంతా పర్యటించి సనాతన ధర్మాన్ని నిలబెట్టారు అంతే కాకుండా భగవద్గీతకు భాష్యం చెప్పిన జగద్గురువులు ఆదిశంకరాచార్యులని తెలిపారు. అలాగే శ్రీ రామానుజాచార్యులు సమానత్వం, భక్తి మార్గాన్ని ప్రజల్లో వ్యాప్తి చేసి భారతీయ సంస్కృతికి చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సత్సంకల్పాలు




పెంపొందించి, సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు. మహావిష్ణువు అవతారమైన పరశురాముడు ధర్మ పరిరక్షణ కోసం చేసిన త్యాగాలు, సమాజానికి ఇచ్చిన విలువలు స్మరించుకోవాల్సినవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ మేనేజర్ పవన్ కుమార్ ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుభద్ర, రేపూడి చలపతిరావు, ప్రముఖ వాస్తు సిద్ధాంతి పవన్ శర్మ, ఉదయ్, రామరాజు రవికుమార్, బ్రాహ్మణ బంధువులు ఖాతాదారులు పాల్గొన్నారు..

# దోమల నిర్మూలనకు మిషన్ మస్కిటో పేరుతో డ్రోన్ల ద్వారా యుద్ధం.. కమిషనర్ కె.మయూర్ అశోక్..





గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 21, గుంటూరు నగరంలో గత కొంత కాలంగా దోమల ఉధృతిపై వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని, దోమల నుండి నగర ప్రజలకు రక్షణ కల్పించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏఐ బేస్డ్ డ్రోన్ల ద్వారా దోమల లార్వాను అంతం చేసేందుకు శ్రీకారం చుట్టామని, నగరంలోని ప్రధాన జలాశయాల్లో డ్రోన్ల ద్వారా దోమల నివారణ మందుల పిచికారీ ప్రక్రియను చేపట్టినట్లు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరవ్యాప్తంగా గుర్తించిన సుమారు 26 ప్రధాన చెరువులు మరియు మురుగునీరు నిల్వ ఉండే లోతట్టు ప్రాంతాలను లక్ష్యంగా మొత్తం 174 ఎకరాల విస్తీర్ణంలో ఈ డ్రోన్ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. సాధారణంగా చెరువుల్లో దట్టంగా పెరిగిన గుర్రపుడెక్క మరియు తూటికాడ కారణంగా జీఎంసి మలేరియా సిబ్బంది నేరుగా లోపలికి వెళ్లి మందు చల్లడం ప్రమాదకరంగా ఉండటమే కాకుండా, ఫలితం కూడా ఆశించిన స్థాయిలో ఉండటం లేదని గుర్తించామన్నారు. సమస్యను అధిగమించేందుకు ఆధునిక ఏఐ ఆధారిత డ్రోన్లను రంగంలోకి దించామని, ఈ డ్రోన్లు నీటి ఉపరితలంపై అతి తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ, దోమల లార్వా అభివృద్ధి చెందే కేంద్రాలపై ఖచ్చితత్వంతో టేమిఫస్ లార్వాసైడ్ మందును పిచికారీ చేస్తున్నాయన్నారు. కేవలం చెరువుల్లోనే కాకుండా, నగరంలోని ప్రతి వార్డులోనూ ఫాగింగ్ మరియు యాంటీ–లార్వా ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. డ్రోన్ల వినియోగం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణాన్ని కవర్ చేయడమే కాకుండా, మనుషులు చేరుకోలేని ప్రాంతాల్లో కూడా దోమల ఉత్పత్తిని అరికట్టడం సాధ్యమవుతుందని వివరించారు. అయితే, జీఎంసి నుండి ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ ప్రజల భాగస్వామ్యం లేనిదే పూర్తిస్థాయిలో దోమల నిర్మూలన సాధ్యం కాదని, ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని, ప్రతి శుక్రవారం డ్రై–డే పాటించి పాత సామాన్లు, టైర్లు, పూల కుండీలలో నీటిని తొలగించుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాల బారి నుండి రక్షించుకోవచ్చని తెలిపారు...

# ద్విచక్ర వాహనం లారీ ఢీ.. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

వీకోట : పెన్ పవర్, ఏప్రిల్ 21, ద్విచక్ర వాహనంలో ఇంటికి చేరుకోవాల్సిన కుటుంబం ఊహించని రోడ్డు ప్రమాదానికి గురై తల్లిదండ్రులు, బిడ్డ తో సహా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించారు. గుండెలు పిండే ఈ ఘటన వికోట మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. ఎడగురికి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమార్తె సరస్వతి(35)ని బైరెడ్డిపల్లి మండలం కడప నత్తం పంచాయతీ చింతలకుంటకు చెందిన హేమచంద్ర(40)కి ఇచ్చి వివాహం చేశారు. అయితే హేమచంద్ర అత్తగారి ఊరిలో కాపురం ఉంటూ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. ఆదివారం రాత్రి చింతలగుంట గ్రామం నుండి ఎడగురికి భార్య, కుమార్తెలతో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. కొమ్మర మడుగు సమీపంలో జాతీయ రహదారిపై వీకోట వైపు నుండి ఎదురుగా వస్తున్న లారీ ప్రమాదవశాత్తు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురు అదుపుతప్పి క్రిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో లారీ అదుపుతప్పి పొలాలలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో సరస్వతి అక్కడికక్కడే మృతి చెందింది.

# ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ విద్యకు అయ్యే ఖర్చు భరించేందుకు బోర్డ్ అంగీకారం... ఏపీ వక్స్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 21, విజయవాడలోని కాలేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 14 వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన అజెండా లపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలు మ్యానేజింగ్ కమిటీలు, పలు ముతవల్లీలను నియమించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా 500 మంది ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత కార్పొరేట్ విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. జెఈఈ మెయిన్స్, నీట్ శిక్షణ అందిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ట్యాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసిన విద్యార్థులకు ఉచిత రెసిడెన్షియల్ విద్య అందించేందుకు దానికి అయ్యే ఖర్చును పూర్తిగా వక్ఫ్ బోర్డు భరించే విధంగా బోర్డు సమావేశం లో తీర్మనించామని తెలిపారు. ప్రత్యేకంగా నిర్వహించిన ట్యాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ



పథకం వర్తిస్తుందని నిర్ణయించారు. ఈ చర్యతో ముస్లిం విద్యార్థుల ఉన్నత విద్యకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. మొదటి ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి గాను 250 మందికి ఉచిత రెసిడెన్షియల్ కార్పొరేట్ విద్య ను అందిస్తామని రెండవ ఏడాది నుంచి ఏటా 500 మందికి ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు. పదవ తరగతి ఫలితాలు విడుదలైన అనంతరం వచ్చే నెలలో ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించి పథకాన్ని ప్రారంభస్తామని తెలిపారు. ఇప్పటికే తాలీం ఏ హునర్ పేరుతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు నిర్వహిస్తున్నామని అదే పేరుతో విద్యా పథకం కూడా కొనసాగుతుందని తెలిపారు. సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసనమండలి సభ్యులు మొహమ్మద్ రుహుల్లా, శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, దావూద్ భాషా బఖావి, బేపారి జాకీర్ అహమద్ సీఈఓ యాఖుబ్ ఖాజీ, వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు...

# ప్రత్తిపాటి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా

**చంద్రబాబుపై పెంచుకుంటున్న ఈర్ష్యాద్వేషాలే జగన్ ను పతనం చేస్తాయి : ప్రత్తిపాటి.**

**పట్టణ వైసీపీనేత, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ అబ్దుల్లా చేరికతో టీడీపీ బలపడుతుంది. : ప్రత్తిపాటి**

**ప్రత్తిపాటి సమక్షంలో కుటుంబసమేతంగా టీడీపీలో చేరిన వైసీపీనేత, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ అబ్దుల్లా.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 20: చిలకలూరిపేట: ఐదేళ్ల పాలనతో విసిగివేసారిపోయే ప్రజలు 2024 ఎన్నికల్లో జగన్ కు గట్టిగా బుద్ధిచెప్పి, వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేశారని, అయినా వైసీపీ నాయకత్వ ఆలోచనల్లో ఏమాత్రం మార్పురాలేదని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీలో కొనసాగుతున్న ఆ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ అబ్దుల్లా మంగళవారం ప్రత్తిపాటి సమక్షంలో తన కుటుంబసభ్యులతో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అబ్దుల్లాకు, ఆయన కుటుంబసభ్యులకు తెలుగుదేశం కండువాలు కప్పి, ప్రత్తిపాటి పార్టీలోకి స్వాగతించారు.

చంద్రబాబుపై ఈర్ష్యాద్వేషాలే జగన్ ను పతనం చేస్తాయి

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఈర్ష్యాద్వేషంతో జగన్ తనను తాను పతనావస్థకు చేర్చుకుంటున్నాడని, వ్యక్తులపై ద్వేషంతో రాష్ట్రానికి అన్యాయం చేయాలనుకోవడం ముమ్మాటికీ మూర్ఖత్వమే అవుతుందన్నారు. అబ్దుల్లా చేరికతో పట్టణంలో టీడీపీ మరింత బలపడుతుందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా అబ్దుల్లా క్రమశిక్షణతో పనిచేస్తారనే నమ్మకం తమకుందన్నారు.

టీడీపీలో చేరిన షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ..

తన ఆరోగ్యాన్ని, వయసును లెక్కచేయకుండా ప్రజల సంతోషం కోసం చంద్రబాబు పడుతున్న కష్టం చూస్తుంటే ఎవరికైనా మనసుకు బాధకలుగుతుందని, అలాంటిది జగన్, వైసీపీ నేతలు మాత్రం నిత్యం కూటమి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి పై దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకున్నారని అబ్దుల్లా పేర్కొన్నారు. జగన్ అమరావతిపై ఎన్ని కుట్రలు చేసినా, చంద్రబాబు అనుకున్నది సాధించి తీరతాడన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో సమగ్రంగా అభివృద్ధి చేసి, రాష్ట్ర రాజకీయ చిత్ర పటంలో చిలకలూరిపేటకు ఎనలేని గుర్తింపును తెచ్చిన ప్రత్తిపాటి పుల్లారావు



నాయకత్వంలో పని చేయడానికి తాను సిద్దపడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగిందని ఈ సందర్భంగా షేక్ అబ్దుల్లా తెలియజేశారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రత్తిపాటి పుల్లారావు వంటి నిబద్దత కలిగిన నాయకుడిని ఎన్నడూ చూడలేదని, మూడు దశాబ్దాల ప్రత్తిపాటి రాజకీయ ప్రస్థానం పేట అభివృద్ధి రూపంలో ప్రతి ఒక్కరికీ కనబడుతుందని,ఆ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడినై ఈ రోజు పార్టీ లో చేరడం జరిగిందని ఈ సందర్భంగా అబ్దుల్లా తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, షేక్ మస్తాన్ వలి, వేటపాలెం సుభాని, నాగండ్ల రాంబాబు, బ్రహ్మయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాకు మంచి నీళ్లు ఇవ్వండి మహాప్రభో

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 21: మాకు మంచినీళ్లు ఇవ్వండి మహాప్రభో అంటూ బాపట్ల పట్టణంలోని పదో వార్డు దగ్గర ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న బజారు లోని మహిళలు కుళాయిలు పట్టుకొని. వారి నిరసన వ్యక్తం చేశారు. దాదాపు మూడు సంవత్సరాల నుండి మంచినీటి ట్యాపులలో మంచినీరు పురపాలక సంఘం విడుదల చేయడం లేదని నివాసస్థులు తెలియజేశారు. పలుమార్లు పురపాలక సంఘం అధికారుల చుట్టూ తిరిగినా గాని ప్రయోజనం లేదని విసుకు చెంది వారి సమస్యను మీడియా దృష్టికి తీసుకువచ్చారు. రాబోయేది వేసవికాలం, మంచినీరు పురపాలక సంఘం అందించకపోతే తమ పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు.



వేసవికాలంలో ప్రతి ఒక్కరికి మంచినీరు చేరే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేస్తుంటే బాపట్ల పట్టణంలో మాత్రం అది అమలు కాకపోవడం ఎంతవరకు న్యాయమని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. జిల్లా కేంద్రంలో ఉండి కనీసం మంచినీళ్ల కొరకు ఇబ్బంది పడటం బాధాకరంగా ఉందని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యపై పురపాలక సంఘ అధికారులు స్పందించి వెంటనే నీటిని ఆ వార్డు ప్రజలకు విడుదల చేయాలని వారు కోరారు....

# ఓబీసీ హక్కుల కోసం --- సమాన ప్రాతినిధ్యం మా లక్ష్యం

నరసరావుపేట, పెన్ పవర్ ఏప్రిల్ 21: పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టరేట్ కార్యాలయంలో సివిల్స్ డే సందర్భంగా బుధవారం ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మరియు జిల్లా ఎస్పీ కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పల్నాడు జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో త్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులు ఓబీసీ వర్గాలకు, ముఖ్యంగా ఓబీసీ మహిళలకు అన్యాయం చేసే విధంగా ఉన్నాయని అయన ఆరోపించారు. ఈ బిల్లులు అట్టడుగు వర్గాల ఆశయాలను దెబ్బతీసేలా వీగిపోయాయని అన్నారు. ఓబీసీ వర్గాలు అనాదిగా సామాజిక, ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికీ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాయని, అయినప్పటికీ తగిన రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఆధిపత్య వర్గాలతో ఎన్నికల్లో పోటీ పడటం ఓబీసీ మహిళలకు కష్టసాధ్యమని, కాబట్టి వారికి ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు అవసరమని అయన తెలిపారు. తదుపరి రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ చట్టంలో ఓబీసీ మహిళలకు సబ్–కోటా కల్పించాలని గతం నుంచి జాతీయ స్థాయిలో పోరాటం జరుగుతుందని అన్నారు. కానీ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వాలు ఈ డిమాండ్‌ను పట్టించుకోలేదని అయన తెలిపారు. ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సమస్యకు పరిష్కారం చూపుతారని ఆశించినప్పటికీ, ఆ దిశగా పురోగతి కనిపించడం లేదని చెప్పారు. మూడు కీలక బిల్లులను తక్షణమే ఆమోదించాలనే తొందరపాటు కారణంగా అవి విఫలమయ్యాయని అయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈ బిల్లులపై పార్లమెంటులో సుదీర్ఘ చర్చలు జరిపి, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా చట్టాలుగా రూపుదిద్దాలని కోరారు. డీలిమిటేషన్ ద్వారా పెరిగే చట్టసభ సీట్లలో ఓబీసీలకు జనాభా నిష్పత్తి మేరకు రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్ చట్టంలో



ఓబీసీ మహిళలకు సబ్–కోటా తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు మరియు శాసనసభల్లో సముచిత ప్రాతినిధ్యం లభించినప్పుడే ఓబీసీల సాధికారిత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పలు బీసీ నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో నాగారపు గురు ఆంజనేయులు, సుతారం విశ్వేశ్వరరావు, బిళ్ళకంటి శ్రీనివాసరావు, విభారపట్టపు శ్రీరాములు, బత్తుల రాజశేఖర్, గార్లపాటి ప్రసన్నకుమార్, వేముల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# గంటల వ్యవధి లో కనబడని పిల్లవాడిని కనుగొన్న ఎస్ ఐ శివకుమార్ యాదవ్

## పిర్యాదు అందిన వెంటనే స్పందించిన ఎస్ ఐ

పెన్ పవర్ పిట్టలవానిపాలెం ఏప్రిల్ 21: పిట్టలవానిపాలెం మండల పరిధి లోని ఖాజీపాలెం గ్రామానికి చెందిన నాగ సాయి అనే బాలుడు కనబడటం లేదు అని తల్లిదండ్రులు చందోలు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. పిర్యాదు స్వీకరించిన వెంటనే ఎస్పీ ఉత్తర్వులు మేరకు, డీఎస్పీ, సీఐ అదేశాల మేరకు ఆచూకీ కోసం ఎస్ ఐ శివకుమార్ వారి సిబ్బంది తో తీవ్రంగా రేయంబవళ్లు శ్రమించారు. కష్టానికి తగిన ఫలితంగా సాంకేతిక పరిజ్ఞానం తో బాలుడి ఆచూకీ కనుగొన్నారు. దీనికి ప్రధాన కారణం ఎస్ ఐ వివరణ ప్రకారం బాలుడు తన తల్లిదండ్రులను డబ్బులు ఇవ్వమని అడగగా నిరాకరించారు. దీనితో మనస్తాపం చెంది నాగ సాయి కొంత సొమ్ము తో టికెట్ కొని మద్రాస్ రైల్ ఎక్కి పారిపోయాడు.సాంకేతిక పరిజ్ఞానం తో కనుగొనగా చెన్నై వెళ్లినట్లు గుర్తించారు. ఇంత తక్కువ సమయం లో కష్టపడి తన అనుభవం తో కేస్ ను ఛేదించినఎస్ ఐ శివకుమార్ ను బాలుడి తల్లిదండ్రులు అభినందనలు తెలుపుతున్నారు.అసలు చందోలు పోలీస్ స్టేషన్ లో ఇప్పటి ఎస్ ఐ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఎన్నో కేస్ లు ఛేదించి అందరి చేత మన్ననలు పొందారు. అంతే కాకుండా తమ శాఖ గురించి ప్రజలకు అవగాహన కలిపించటం కోసం నిత్యం కఠోర శ్రమతో ఉద్యోగ బాధ్యతలు చేస్తూ నేరగాళ్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు అని ప్రజల్లో జోరుగా అభినందనల వెల్లువెత్తుతున్నాయి.ప్రతి ఒక్కరికి ఎస్ ఐ అంటే కుటుంబసభ్యుడిలా ఉంటూ తనదైన శైలి లో ముందుకు సాగుతూ తన సిబ్బందిని కూడా నిబద్దత తో ఉద్యోగం చేయించడం ఆయన పని తీరుకు దర్పణం పడుతుంది.




రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అలంకరించాలి అని ప్రతి ఒక్కరి కోరిక.దీనికి ప్రధాన కారణం ఈ స్థాయిలో ఇంత నిబద్దత తో ఉద్యోగం చేస్తూ ఉంటే ఉన్నత స్థాయి లభిస్తే ఇంకా ఎన్నో పనులు చేసి అందరి మన్ననలు పొందుతారని అందరి భావన..

# రైతు ఆదాయం పెరగాలి

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 21:: రైతు ఆదాయం పెంచే దిశగా ప్రాథమిక రంగాల శాఖలు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. ప్రాథమిక రంగాల శాఖలతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవసరం మేరకు పంటల విధానాన్ని మార్పు చేసి అధిక ఆదాయం వచ్చే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పంటల వారీగా వస్తున్న ఆదాయాన్ని పరిశీలించాలని, ఉత్తమ మార్కెటింగ్ విధానాలను అనుసరించాలని ఆదేశించారు. రైతుల పెట్టుబడులు తక్కువ కావాలని అందుకు అవసరమగు యాంత్రికరణ పెంచాలని సూచించారు. పొలంబడి కార్యక్రమాలను నిర్వహించాలని అందులో అందుబాటులో ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయం సేవలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు ఈ కేవైసీ, ఇ పంట చేయాలని స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కేవలం సాంకేతిక పరిజ్ఞానంగా కాకుండా రైతులకు అత్యంత ఉపయోగకరమైన పరికరంగా ఉపయోగించాలని అన్నారు. రైతుకు మంచి ధరలు రావాలని, ఎగుమతి రకం ఉత్పాదకాలు పొందాలని అన్నారు. ఉద్యానవన ఉత్పాదకాలకు పశ్చిమ ఆసియాలో మంచి గిరాకీ ఉందని అన్నారు. మండలాల వారీగా పంటల వివరాలు ఆదాయ మార్గాలు మార్కెటింగ్ తదితర వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఖరీఫ్ పంటను ముందుకు తీసుకువచ్చే విధంగా ఆలోచన చేయాలని తద్వారా తుఫాన్ల తాకిడి నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని అన్నారు.

# ఇంటింటికీ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం

నెల్లూరు పెన్ పవర్, ఏప్రిల్, 21:1 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలో 28 వ డివిజన్ లో ఉన్న మిలటరీ కాలనీలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్ఫూర్తితో 16వ రోజు మన కార్పొరేటర్ –మన ఇంటికి" కార్యక్రమంలో భాగంగా వీధి– వీధి తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య సాయి సునీల్ మరియు సురేష్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, తులసీ, రమేష్, రాదీప్ ,అన్వర్ ,చిట్టిబాబు పాల్గొన్నారు.